బోడుప్పల్: కూరగాయల వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న బోడుప్పల్ మేయర్ బుచ్చిరెడ్డి, విజయ్ తదితరులు

అల్వాల్ డివిజన్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

నాచారంలో కరపత్రాలు అందజేస్తూ ప్రచారం చేస్తున్న సాయిజెన్ శేఖర్

బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రజలకు మేలు

- జోరుగా బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం
- బూత్‌ల వారీగా ఓటర్లను కలుస్తున్న కార్యకర్తలు
- పాల్గొంటున్న ఎమ్మెల్యేలు, అభ్యర్థి రాగిడి

చర్లపల్లి డివిజన్ చక్రీపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మహేశ్‌గౌడ్, తదితరులు


అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మేడ్చల్, మే 6 : ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప ఆలయంలో సోమవారం జరిగిన బీరప్ప, కామరాతి దేవతల కల్యాణ మహోత్సవంలో ఆయన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దైవ దర్శనం చేసుకొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల్లో తనను గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో కూడా రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మల్లారెడ్డి, లక్ష్మారెడ్డిలకు స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, కౌన్సిలర్ కౌడె మహేశ్, తుడుం గణేశ్, నాయకులు భాస్కర్ యాదవ్, రాజమల్లారెడ్డి, నాగరాజు ముదిరాజ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- **చర్లపల్లి:** చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, నాగర్జుననగర్ కాలనీ, చక్రీపురం, చర్లపల్లి, చిన్న చర్లపల్లి, ఈసీనగర్, రైల్వే విహార్, ఇందిరా గృహ కల్ప కాలనీ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేమూరి మహేశ్ గౌడ్, కనకరాజుగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఇంటింటికీ బూత్‌లవారీగా ప్రచారం నిర్వహించారు.
- **కీసర:** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం మండల ఇన్‌చార్జి సునీత ఆధ్వర్యంలో పలు గ్రామాల్లోని బీఆర్ఎస్ నేతలతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బాల్‌రాజ్, రమేశ్ పాల్గొన్నారు.
- **ఘట్‌కేసర్:** పోచారంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఘట్‌కేసర్‌లో అధ్యక్షుడు బి.శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పలు వార్డుల్లో ప్రచారం చేశారు.
- **జవహర్‌నగర్:** మల్కాజిగిరిలో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు పక్కా అని మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును కోరుతూ సోమవారం మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో జవహర్‌నగర్‌లోని పలు డివిజన్‌లలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణం, స్వప్న, కాలనీవాసులు పాల్గొన్నారు.
- **మల్కాజిగిరి:** పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఓటమి తప్పదని డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్‌లోని కాలనీలో ఇంటింటికి కార్పొరేటర్‌తో పాటు నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పేదల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలుపరిచారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను అటకకు ఎక్కించారని అన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలని ప్రసంగాలతో ఉదరగొట్టారని, గెలిచాక గ్యారెంటీలను మరిచారని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతామని అన్నారు. ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేష్‌గౌడ్, హనుమంతు, యాదగిరి గౌడ్, మహేష్, మధు, గిరి, రాజాందర్, లింగారెడ్డి, వీణ, సింధు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.
- **కాప్రా:** కాప్రాడివిజన్‌లో నాయకులు, కార్యకర్తలు బూతుల వారీగా ఇంటింటికీ తిరిగుతూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు నవీన్‌గౌడ్, వెంకటేష్, ఎండీ గౌస్, భాస్కర్‌గౌడ్, చందు, ఇందిరాగౌడ్, వెంకటేష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.
- **ఉప్పల్:** నాచారం డివిజన్‌లో రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా బూత్‌కమిటీ సభ్యులు సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. నాచారంలో 45 బూత్‌కమిటీల ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచార ఏర్పాట్లను గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించారు.
- **నేరేడ్‌మెట్:** నేరేడ్‌మెట్ డివిజన్ సైనిక్‌నగర్‌లో రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరుతూ నాయకులు,కార్యకర్తలు ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నార.


బోడుప్పల్: సూరజ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, నాయకులు కృష్ణ, రేణుక రవికుమార్, చక్రపాణి గౌడ్ తదితరులు.

శామీర్‌పేట మండలం లాల్‌గడీ గ్రామంలో..

శామీర్‌పేట మండలంలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రజిని,బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కుమార్, మన్మచారి, మాజీ డైరెక్టర్ విజయ లక్ష్మి, జగదీశ్‌గౌడ్, ఇమ్రాన్

- **శామీర్‌పేట:** లాల్‌గడి మలక్‌పేట గ్రామంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు బాబు, ఎల్లమయ్య, పాషా, తదితరులు ఇంటింటి ప్రాచారం చేపట్టారు.

ప్రశాంతంగా ఓటుహక్కును వినియోగించుకోండి

మేడ్చల్‌లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

జవహర్‌నగర్, మే 6: ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును ప్రజలు వినియోగించుకోవాలని, ఎవరైనా ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో నాగరాజు హెచ్చరించారు. జవహర్‌నగర్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాల్లో సీఏపీఎఫ్, స్థానిక పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సాయిబాబానగర్, వంపుగూడ, ఎల్లారెడ్డిగూడ, యాప్రాల్‌లో మహంకాళిటెంపుల్, ముత్తుస్వామికాలనీ, కవేలిలేన్ తదితర ప్రాంతాల్లో కవాతు చేశారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్సై ఇద్రీస్‌అలీ, ఎస్సై అనిల్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో..

మేడ్చల్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం పోలీసులు కవాతు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన కవాతు వివేకానంద విగ్రహం, మార్కెట్, తహసీల్దారు కార్యాలయంతో పాటు పలు వీధులు మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నర్సింహ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ సత్యనారాయణ, ఎస్సైలు, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

రాంపల్లిలో...

మేడ్చల్‌కలెక్టరేట్: నాగారం మున్సిపాలిటీ పరిధి రాంపల్లిలోని పలు పోలింగ్ స్టేషన్ల పరిధిలో సోమవారం సీఐ వెంకటయ్య ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఎస్సై రాజశేఖర్, కర్ణాటకరిజర్వు పోలీసులు పాల్గొన్నారు.

సైనిక్‌నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కీసరలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలును కోరుతున్న మాజీ మేయర్ కావ్య


కాప్రాడివిజన్‌లో కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

'దొంగ' బుద్ధి మారలే..

- ఉపాధి కల్పించినా.. చోరీలు మానలేదు
- పాత నేరస్తుడి అరెస్టు..సొత్తు స్వాధీనం
- వందకు పైగా కేసులు..అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

వివరాలు వెల్లడిస్తున్న మల్కాజిగిరి డీసీపీ పద్మజ

ఉప్పల్, మే 6: చోరీలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కి, జైలు శిక్ష అనుభవించిన వ్యక్తిలో మార్పు కోసం పోలీసులు ప్రయత్నించారు. ఉపాధి కోసం టిఫిన్ సెంటర్‌ను పెట్టించారు.అయినా బుద్ధి మారలేదు.. చోరీలు చేయడం మానుకోలేదు. ఇటీవలి మళ్లీ చోరీలు చేస్తూ, పోలీసులకు సవాల్‌గా మారిన పాత నేరస్థుడు పోలీసులకు చిక్కారు. ఈ సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగులోకి వచ్చింది. ఉప్పల్‌లోని మల్కాజిగిరి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మల్కాజిగిరి జోన్ డీసీపీ పీవీ.పద్మజ వివరాలు వెల్లడించారు. విజయవాడకు చెందిన షీలంశెట్టి వెంకటరమణ(50) అలియాస్ శ్రీను పాత నేరస్తుడు. జనగాం ప్రాంతంలో పేపర్ బిజినెస్ చేస్తున్నాడు. 20 సంవత్సరాల క్రితమే హైదరాబాద్ వచ్చాడు. పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం తాళం వేసి ఉన్న ఇండ్లలో చోరీలకు పాల్పడుతున్నాడు. ఈ మేరకు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వరుస దొంగతనాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై చోరీలకు పాల్పడుతున్న వెంకటరమణను అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి 21 తులాల బంగారం, 1 కేజీ వెండి, లక్షా యాభై వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. చోరీ కేసును ఛేదించిన పోలీసులను డీసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, పోచారం ఐటీ కారిడార్ సీఐ బి.రాజు, డీఐ శ్రీనివాస్, డిటెక్టివ్ ఎస్సై యుగేందర్, సిబ్బంది రాములు, బి.శ్రీనివాస్, కరుణాకర్, వెంకటేష్, శ్రీను పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి : డీసీపీ పీవీ.పద్మజ

చోరీల నివారణలో కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళం వేసేటప్పుడు సెంట్రల్ లాక్‌ను ఏర్పాటు చేసుకోవాలి. సాధ్యమైనంత మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ఇంటికి తాళం వేసి వెళ్లేవారు, విలువైన వస్తువులను బీరువాలో వదిలి వెళ్లవద్దు. కాలనీల్లో తప్పక సీసీ కెమెరాలు ఉండేలా చూసుకోవాలి.

హోటల్ పెట్టించినా... మానని చోరీలు

చోరీలు చేస్తూ పోలీసులకు చిక్కి, జైలు జీవితం అనుభవించిన వెంకటరమణకు 2014లో నాటి సైబరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ చేపట్టి, ఉపాధికి అవకాశం కల్పించారు. ఈమేరకు ఉప్పల్ రింగ్‌రోడ్డులో మైత్రి టిఫిన్ సెంటర్‌ను ఏర్పాటు చేయించారు. 4 సంవత్సరాలు టిఫిన్ సెంటర్‌ను నడిపిన వెంకటరమణ మళ్లీ చోరీలు చేయడం ప్రారంభించాడు.

రెక్కీ సమయంలో వికలాంగుడిగా నటన

చోరీలకు పాల్పడే ప్రదేశంలో, రెక్కీ చేసే సమయంలో వికలాంగుడిలా నడుస్తూ, ముఖానికి మాస్కులు ధరించి వెళ్తాడు. చేతులకు గ్లౌజ్‌లు ధరించి, ఎలాంటి ఆనవాళ్లు దొరకకుండా జాగ్రత్తలు తీసుకుంటాడు. సీసీ కెమెరాలకు చిక్కకుండా పలు జాగ్రత్తలు పాటించాడు. అయినా పోలీసులకు చిక్కాడు.

వేర్వేరు చోట్ల ముగ్గురు అదృశ్యం

అదృశ్యమైన అఖిల(ఫైల్)

సునీల్(ఫైల్),

రాజశేఖర్ (ఫైల్)

మల్కాజిగిరి, మే6: మద్యానికి బానిసైన వ్యక్తి అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం... ఐఎన్ నగర్‌కు చెందిన రాజశేఖర్(54) కొన్ని నెలలుగా మద్యానికి బానిసైనాడు. బుధవారం రాత్రి మద్యం మత్తులో భార్యతో గొడవపడి ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆయన కోసం కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ దొరకలేదు. కుమారుడు రాఘవేంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో..

జవహర్‌నగర్: జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడలోని సాయిబాబానగర్‌లో బూస సునీల్, భార్య సుశీల, కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నారు. సునీల్ ఈనెల 2న పింఛన్ తీసుకోవడానికి అని ఇంటి నుంచి వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో సునీల్(62) ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపారు.అదేవిధంగా కాప్రా మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడలో తన్నీరు శ్రీను, భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తెతో కలిసి నివాసముంటున్నారు. స్థానికంగా తాపీ మేస్త్రీ పనులు చేస్తూ శ్రీను జీవనం సాగించేవారు. కుమార్తె అఖిల తల్లితో కలిసి హౌస్ కీపింగ్ పనులకు వెళ్లేది. ఈనెల 5న పనులు ముగించుకుని కుటుంబసభ్యులందరూ నిద్రకు ఉపక్రమించారు. ఈ క్రమంలో ఉదయమే నిద్రలేచిన అఖిల ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో అఖిల(17) ఆచూకీ కోసం వెతికి నా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ముగింపు

ఆలయంలో పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

కీసర, ఏప్రిల్ 6: చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారి ఆలయంలో జరుగుతు న్న బ్రహ్మోత్సవాలు సోమవారం చక్రస్నానంతో ముగిశాయి. సోమవారం స్వామివారికి మహాపూర్ణాహుతి, శతఘాభిషేకం మహాకుంభాన్ని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ప్రధాన అర్చకులు నర్సింహాచార్యులు వేదపండితులు నిర్వహించారు.పంచామృతాలు వివిధ రకాల జలాలతో స్వామివారికి శతఘటాభిషేకాన్ని నిర్వహించారు. అనంతం సుదర్శన పెరమాల్‌కి చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలను ముగించారు. భక్తులకు అన్నదానంచేశారు.ఈ పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, నక్క ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ వారిని శాలువాతో ఘనంగా సత్కరించి స్వామివారి జ్ఞాపికను అందజేశారు.

కీసరగుట్టలో భక్తుల సందడి

కీసర, మే 6: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామిని సోమవారం భక్తులు దర్శించుకున్నారు. గర్భాలయంలో స్వామివారికి తేనే, ఆవుపాలు, పంచామృతంతో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి మహాన్యాస పూర్వ రుద్రాభిషేకాన్ని నిర్వహించారు.

9న ఘట్‌కేసర్‌లో రాగిడి కార్నర్ మీటింగ్

ఘట్‌కేసర్,మే6: ఈనెల 9న ఘట్‌కేసర్‌లో మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ఘట్‌కేర్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈ సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థిరాగిడి లక్ష్మారెడ్డి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,బీఆర్ఎస్ నాయకుడు భద్రారెడ్డి హాజరవుతారని వివరించారు.మున్సిపాలిటీకి చెందిన ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు,నాయకులు,మహిళలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

విస్తృతంగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం


చర్లపల్లి: డివిజన్ పరిధి వెంకట్‌రెడ్డినగర్‌లో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్న డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, కాంగ్రెస్ నాయకులు తదితరులు

PUBLIC NOTICE

The General Public is Hereby Informed that My Client Sri Movva Satyanarayana S/o. Sri Venkate shwar Rao, Aged: 61 yrs, Occ: Business. R/o Flat No. 1303, Sri Sairam Towers Hafeezpet, Hyderabad -500040 has entered into an Agreement of Sale with possession with Sri. Pasham Bhaskar, S/o Pasham Sathaiah, Aged: 54 years, Occ: Business. R/o H. No. 2-12-8, Guda. Bhongir Town, Yadadri Bhongir District, Telangana State. Represented by his AGPA Holder Sri K. Mahipal Reddy S/o. K.Pulla Reddy, Aged: 58 yrs, Occ: Business. R/o H.No. 9-28/1, HMT Nagar, Nacharam, Hyderabad -500076 with respect to Agricultural Land Admeasuring Ac 05.00 Gts which is in Survey No. 393/ఉ Situated at Rampally Village, Keesara Mandal, Medchal Malkajgiri District. Telangana State. and have also paid part sale consideration to him.

It is hereby warned the General Public that they should not proceed with any transactions with regard to the aforesaid property with Sri. Pasham Bhaskar or his AGPA holder Sri. K. Mahipal Reddy or their Family members/ representatives/ agents/ Power of Attorney holder/s as the above-said property have entered an Agreement of Sale with my client.

If any person/s proceeds with any type of understanding/transaction for the above said property, with the people mentioned above. They would be held responsible for the cost and consequence thereof and my client will not be held responsible for the same.

Sd/- J N Malleswari, Advocate
High Court of Telangana,
Flat No: 401, Meenakshi Homes,
Miyapur, Hyderabad-500072. Ph: 9885882972

రేవంత్‌వి బుడ్డర్ ఖాన్ మాటలు

మేడ్చల్ రోడ్ షోలో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

మేడ్చల్, మే 6: రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా బుడ్డర్‌ఖాన్‌లాగా మాట్లాడుతున్నాడని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ విమర్శించారు. మేడ్చల్‌లో సోమవారం రాత్రి జరిగిన రోడ్ షో ఆయన పాల్గొని, వివేకానంద విగ్రహం వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. ఆడ బిడ్డలకు రూ.2500 ఇస్తా, వికలాంగులకు రూ.6 వేల పింఛన్ ఇస్తా, కల్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్ష, తులం బంగారం ఇస్తా, రూ.2వేల పింఛన్‌ను రూ.4వేలు చేస్తామంటూ అసెంబ్లీ ఎన్నికల్లో హామీలు ఇచ్చాడన్నారు. కానీ అధికారంలో వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రూ.2 లక్షల రైతు రుణం మాఫీ అయిందా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడు అనుకున్నాం కానీ బుడ్డర్‌ఖాన్‌లా మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధాని చేయాలి అంటున్నాడన్నారు. కాంగ్రెస్‌కు 40, 50 సీట్లు కన్నా ఎక్కువ రావని, రాహుల్ ప్రధాని అయ్యేది లేదన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే నేరుగా ప్రధాని మోడీ వద్దకు వెళ్లి, అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మల్కాజ్‌గిరిలో ప్రధాని పర్యటించిన సందర్భంగా గెలిచి రావాలని, ప్రజలు అడిగినవన్ని నెరవేరుస్తానని హామీ ఇచ్చారని ఆయన చెప్పారు.